ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 17.05.2025 సమయం: 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భూభారతి చట్టంతో మండల స్థాయిలోనే భూ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవిన్యూశాఖ పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.

2. హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధికి అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

3. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఈ సాయంత్రం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర నిర్వహిస్తారు.

4. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు , రేపు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**PONGULETI JAGITYAL**

భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం వేగంగా జరుగుతూ రైతులకు నమ్మకమైన భూ సమాచారం అందుతుందని రాష్ట్ర రెవిన్యూశాఖ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ రోజు జగిత్యాల జిల్లా బుగ్గారంలో భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పాల్గొని మాట్లాడారు.

న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ఈ చట్టం ద్వారా మండల స్థాయిలోనే భూ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**(BYTE)**

పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కూడా త్వరలోనే అర్హులందరికీ మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాగా , నిన్న రాత్రి జగిత్యాల కలెక్టరేట్లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి భూ సమస్యలను కలెక్టర్లు మానవీయ కోణంలో పరిష్కరించాలని ఆదేశించారు.

పీటీసీ, జగిత్యాల

**SPR HILLS**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి హైదరాబాద్ లోని ఎస్పీఆర్ హిల్స్ లో GLSR త్రాగేనీరు రిజర్వాయర్ ని ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ నగరం రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో నగర ప్రజలకు తాగు నీరు , రోడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు సమగ్రమైన ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బోరబండ , రహమత్ నగర్ , ఇతర కాలనీల ప్రజల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని GLSR రిజర్వాయర్ పూర్తి చేయాలని పలుమార్లు ఆందోళన చే పట్టా కేంద్ర మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇన్నేళ్ల తర్వాత ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసుకొని అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధికి అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

SDP

**D.CM BHATTI**

కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపనలు , ప్రారంభోత్సవాలు చేశారు. కొత్తగూడెం కలెక్టరేట్ ప్రాంగణంలో కోటీ 96 లక్షల రూపాయిలు , పాల్వంచ శ్రీనివాస కాలనీలో 3 కోట్ల 13 లక్షల రూపాయలు, పాండురంగాపురంలో 2 కోట్ల 63 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న 3 నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి , వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు.

పీటీసీ, కొత్తగూడెం

**JEE**

ఐఐటీల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) రేపు నిర్వహించనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్‌లో క్వాలిఫై అయిన 2.5 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. ఈ పరీక్షలో సాధించిన ర్యాంకుల ఆధారంగా దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్‌తోపాటు ఆదిలాబాద్ , కరీంనగర్, ఖమ్మం, కోదాడ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సత్తుపల్లి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

PN

**MISS WORLD SPORTS DAY**

ప్రపంచ సుందరి పోటీల్లో భాగంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ రోజు జరుగుతున్న క్రీడల్లో మిస్‌వరల్డ్ పోటీదారుల పాల్గొన్నారు. మొత్తఖుది క్రీడల్లో పాల్గొనగా, తాంగ్ -త మార్షల్ ఆర్ట్స్, రోలర్  స్కేటింగ్ ప్రదర్శన, యోగ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక మంత్రి  జూపల్లి కృష్ణారావు ,  బీసీసీఐ ఉపాధ్యాక్షఉడు రాజీవ్ శుక్లా    ,   తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి    , పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

SDP

**ISRO**

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో శ్రీహరికోట నుంచి పీఎస్‌ఎల్‌వీ-సి61 ప్రయోగానికి ఈ ఉదయం కౌంట్ డౌన్ మొదలైంది. రేపు ఉదయం 5 గంటల 59 నిమిషాలకు రాకెట్ నింగిలోకి ఎగురుతుంది. ఈ వాహక నౌక మోసకెళ్లనున్న      'EOS-09-  రీశాట్ వన్ బీ '  ఉప గ్రహం... దేశ రక్షణ ,  నిఘా, పర్యవేక్షణ వంటి కార్యకలపాలను మెరుగుపరచనుంది. కాగా , ఈ ఏడాది జనవరిలో 100 రాకెట్ ప్రయోగాల మైలురాయిని అందుకున్న ఇస్రో  , రేపటితో 101వ రాకెట్ ప్రయోగం పూర్తి చేసుకుంది.

Desk

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని  updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**KALESWARAM**

కాళేశ్వరంలో నిన్న రాత్రి భారీ వర్షం కురవడంతో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల మౌలిక సదుపాయాలు కొంతమేర దెబ్బ తిన్నాయి. దీంతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. మరోవైపు భక్తులు అసౌకర్యానికి గురికాకుండా వేగంగా ఏర్పాట్లను పునరుద్ధరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈరోజు పుష్కరాల మూడోరోజు.

Desk

**METRO**

పెరిగిన హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు ఈరోజు నుంచి అమలలోకి వచ్చాయి. కనీస ఛార్జీ 10 రూపాయల నుండి 12 రూపాయలకు... గరిష్ఠ టికెట్ ధర 60 రూపాయల నుండి 75 రూపాయలకు పెంచారు. రెండు నుంచి నాలుగు కిలోమీటర్ల వరకు 18 రూపాయిలు , 24 కిలోమీటర్ల పైన అయితే 75 రుపాయిలు వసూలు చేస్తారు.

PN

**THIRANGA YATRA**

ఆపరేషన్ సింధూర్ విజయం నేపథ్యంలో సైన్యాన్ని గౌరవించి కృతజ్ఞత తెలియజేసేందుకు బీజేపీ ఆధ్వర్యంలో ఈ సాయంత్రం హైదరాబాదులో తిరంగా యాత్ర జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రి, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి పాల్గొంటారు. భారత సైన్యం సాధించిన విజయాలను స్మరించుకునేందుకు ఈ యాత్ర జరుగుతుందని, పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్ ను ఖాళీ చేసి ఉగ్రవాద ఆశ్రయాలను ధ్వంసం చేసిన తర్వాతే పాకిస్తాన్ తో దౌత్యపరంగా ఎటువంటి చర్చలన్నా సాధ్యమని మన దేశం స్పష్టం చేసిందని కిషన్ రెడ్డి చెప్పారు. పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు పార్టీలకతీతంగా స్థిరంగా యాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమై ఈ తిరంగా యాత్ర ట్యాంక్ బండ్ పై ఉన్న ఆర్మీ ట్యాంక్ వద్ద ముగిస్తుంది.

Desk

**WEATHER**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తూ... ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, మెదక్, ఖమ్మం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే 3 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల సెల్సియస్ వరకు తక్కువగా నమోదయ్యే అవకాశ ఉందని పేర్కొంది.

PN

**RAIN ASIFABAD**

నిన్న రాత్రి ఆసిఫాబాద్ జిల్లాలో కురిసిన వర్షాలకు పెంచికలపేట , కౌటాల, దహగం మండలాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. కాగజ్ నగర్ మండలం ఈస్ గాం లో మొక్కజొన్న పంట గాలికి కింద పడిపోయింది. వర్షాల వల్ల నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

PTC, Asifabad

**SANGAREDDY**

సంగారెడ్డి జిల్లాలో మొత్తం 218 కొనుగోలు కేంద్రాల ద్వారా 52 వేల 478 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల బ్యాంకు ఖాతాల్లో 121 కోట్ల 75 లక్షల రూపాయలు జమ చేశామన్నారు.

PTC, Sangareddy

**తిరంగా ర్యాలీ...**

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని భారత సైనికులకు మద్దతుగా వారి పోరాట పటిమను అభినందిస్తూ మంచిర్యాలలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో  తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ ఆకాశావాణితో మాట్లాడారు.

(BYTE)

పిటిసి, మంచిర్యాల

**భద్రాద్రి కొత్తగూడెం గురుకులం**

2025-26 విద్యా సంవత్సరానికిగాను భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జిల్లాలలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలలో స్పాట్ కౌన్సిలింగ్ ముగిసింది. 737 సీట్లకు గాను 737 మంది బాలికలు వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొందారు. 810 సీట్లలో 450 మంది బాలురకు ప్రవేశాలు పొందారు.

పీటీసీ, కొత్తగూడెం

**BHONGIR-STUDENTS**

కార్పొరేట్ కళాశాలలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ లో చేరడానికి యాదాద్రి జిల్లాలోని ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బీసీ, వికలాంగుల, విద్యార్థుల నుంచి  దరఖాస్తులు ఆహ్వానిస్తూ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డీకే వసంతకుమారి ప్రకటన విడుదల చేశారు. ఈనెల 31 వరకు telanganaepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పీటీసీ, భువనగిరి

**TTD**

తిరుమల శ్రీవారి ఆగస్టు  నెల కోటా ఆర్జిత సేవా టికెట్లను ఎల్లుండి ఉదయం పది గంటలకు విడుదల  చేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం-టీటీడీ వెల్లడించింది. అలాగే , జూలై నెలకు సంబంధించిన శ్రీవారి సేవ , పరకామణి సేవ, నవనీత సేవ టికెట్లను ఈ నెల 29న ఉదయం పది గంటలకు విడుదల చేయనున్నట్లు తెలియజేసింది.

PN

**మంచిర్యాల**

మంచిర్యాల జిల్లా నెన్నల మండలం నందుల పల్లె గ్రామం లో నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న వ్యక్తి నీ అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 40 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు మంచిర్యాల ఎస్సై ప్రసాద్ తెలిపారు. వీటి విలువ లక్ష 20 వేల వరకు ఉంటుంని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి దాడి చేసినట్లు ఎస్సై తెలిపారు.

పీటీసీ, మంచిర్యాల